Disclaimer: we collected these articles from Internet part of Social Awareness Campaign, we are thankful to the creators. We use for non-profit, free education purpose only. To know more, please visit: www.freegurukul.org

# పెప్సీ, కోలా కన్నా.. దేశీ పానీయమే మిన్న!

## ప్యాకేజ్డ్ పళ్ల రసాలకు పెరుగుతున్న ఆదరణ

### స్థానిక పానీయాలపైనా బెవరేజ్ కంపెనీల దృష్టి



మన దేశంలో పెప్సీ, కోకా కోలా, థమ్సప్‌వంటి గ్యాస్ ఆధారిత కూల్‌డ్రింక్స్‌కు బదులు ఆరోగ్యకరమైన, సహజ సిద్ధమైన పళ్లరసాలు, స్థానికంగా ప్రసిద్ధి చెందిన పానీయాలను ఇష్టపడే వారు క్రమంగా పెరుగుతున్నారు. దీంతో బెవరేజ్ కంపెనీలు కార్బొనేటెడ్ డ్రింక్స్‌తోపాటు ప్యాకేజ్డ్ జ్యూస్‌లు, లోకల్ ఫ్లేవర్డ్ డ్రింక్స్‌ను అందుబాటులోకి తెస్తున్నాయి. మామిడి, బత్తాయి, జామతోపాటు ఇప్పుడు ఏ పండు రసం కావాలన్నా మార్కెట్లో లభిస్తున్నాయి. ఆమ్ పన్నా, జల్ జీరా, బట్టర్‌మిల్క్, లస్సీ, రోజ్ మిల్క్ వంటి స్థానిక రుచులు సైతం ఇప్పుడు అందుబాటులో ఉంటున్నాయి. పేపర్ బోట్, రియల్, ట్రాపికానా, మినిట్ మెయిడ్, డెల్ మోంటేతో పలు బ్రాండ్లు పలు రకాల ప్యాకేజ్డ్ పళ్ల రసాలను మార్కెట్లో విక్రయిస్తున్నాయి. సహజ సిద్ధమైన ప్యాకేజ్డ్ కొబ్బరి నీళ్లకు సైతం ఈమధ్యకాలంలో డిమాండ్ అనూహ్యంగా పెరుగుతోంది. దీంతో పలు బడా కంపెనీలతోపాటు గోలీసోడా, కోకోజల్, కోకోస్లై వంటి స్టార్టప్ బ్రాండ్లు సహజమైన కొబ్బరి నీళ్లను ప్యాక్ చేసి విక్రయిస్తున్నాయి. చాలా వరకు ప్యాకేజ్డ్ పళ్ల రసాలు, పానీయాల్లో చక్కెరతోపాటు అవి దీర్ఘ కాలం మన్నేందుకు అవసరమైన సంరక్షణకారకాలు మిళితమై ఉంటున్నాయి. సహజసిద్ధమైన వాటితో పోలిస్తే వీటి ధర తక్కువే అయినప్పటికీ అంత ఆరోగ్యకరమేమీ కాదు. ఈ విషయంలో బ్రాండ్ ఎంపికలో జాగ్రత్త అవసరమని పోషక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

### ప్యాకేజ్డ్ పళ్లరసాలు, పానీయాల విక్రయ బ్రాండ్లు

- పేపర్ బోట్
- మినిట్ మెయిడ్
- రియల్
- ట్రాపికానా
- డెల్ మోంటే

### తగ్గుతున్న సాఫ్ట్‌డ్రింక్స్ వాటా

- ఢిల్లీకి చెందిన కన్సల్టింగ్ సంస్థ టెక్నోప్యాక్ అడ్వైజర్స్ నిర్వహించిన అధ్యయనం ప్రకారం.. గడచిన మూడు సంవత్సరాల్లో ప్యాకేజ్డ్ స్థానిక పానీయాలకు డిమాండ్ 32 శాతం పెరిగింది. కోక్, పెప్సీ వంటి సాఫ్ట్‌డ్రింక్స్ డిమాండ్ కంటే మూడు రెట్లు అధికం.
- 2014-15లో దేశీయంగా ఏరేటెడ్, సాఫ్ట్‌డ్రింక్స్ ఉత్పత్తి 323.6 కోట్ల లీటర్లు కాగా.. 2016-17లో 264.45 కోట్ల లీటర్లకు తగ్గిందని కేర్ రేటింగ్స్ ఈమధ్య నివేదిక విడుదల చేసిన నివేదికలో పేర్కొంది.

## గోల్డ్‌స్టీన్ రీసెర్చ్ నివేదిక ప్రకారం

- **16.2% : 2016 నుంచి 2024 మధ్యకాలంలో** ప్యాకేజ్డ్ పానీయాల మార్కెట్ సంచిత వృద్ధి
- **2000 కోట్ల డాలర్లు : మరో ఐదేళ్లలో (2024కల్లా)** ప్యాకేజ్డ్ పానీయాల మార్కెట్ సైజు
- **రూ.2,600 కోట్లు : కోకోస్లై అంచనా ప్రకారం** దేశంలో కొబ్బరి నీళ్ల విక్రయ మార్కెట్ పరిమాణం.
- **రూ.40-50 కోట్లు : ప్యాకేజ్డ్ కోకోనట్ వాటర్ మార్కెట్ సైజు**